తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
30 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

# కూలీల సమస్యలకు 'అక్క' భరోసా



## కొత్తపేట రోడ్డుకు తక్షణ గ్రీన్ సిగ్నల్!

- ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించిన మంత్రి సీతక్క
- నిజామాబాద్ పర్యటనలో మంత్రి సీతక్క
- పాల్గొన్న ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

**నిజామాబాద్ ( జనంసాక్షి ) :**
నిజామాబాద్ జిల్లా పర్యటనలో రాష్ట్ర మంత్రి సీతక్క బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం రూరల్ మండలంలోని మల్కాపూర్ కొత్తపేట లో పర్యటించి.. ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. వారితో ఆప్యాయంగా పలకరించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలతో కలిసి కాసేపు శ్రమ దానం చేసి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందని వెల్లడించారు. ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం అలసత్వం కారణంగా కొన్ని సాంకేతిక ఇబ్బందుల కారణంగా కూలీలు సతమతమవుతున్నారని తెలిపారు. కొత్తపేట గ్రామస్థులు రోడ్డు విషయం ప్రస్తావించగా తక్షణమే మంజూరు చేస్తామని మంత్రి తెలపడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తంచేశారు.
అటు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..వారు మాట్లాడారు.. ఎన్నో ఏళ్లుగా పార్టీ కార్యాలయం లేక సతమతమవుతున్నట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే పనిచేస్తుందని.. సొంత ఆస్తులు కూడా లేవని ఇది కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత అన్నారు. ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ? పార్టీ కార్యాలయం కోసం కృషి చేసిన అగ్రనాయకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయి రెడ్డి, అమృతాపూర్ గంగాధర్, పొలసాని శ్రీనివాస్, ఆర్మూర్ బాల్ రాజ్, చిన్నా రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి
### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఉపాధి కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు చేపట్టాలి**

**గుండారం ఐకెపి సెంటర్, ఎన్.ఆర్.ఈజీ.ఎస్ (ఎస్సారెస్పీ కెనాల్) పనుల పరిశీలన**

**మంథని, ( జనంసాక్షి ) :**
జిల్లాలో నాణ్యమైన ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కమాన్‌పూర్ మండలంలోని గుండారం ఐకెపి సెంటర్‌ను, ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. ధాన్యం సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ మంది హమాలీ కార్మికులను సమకూర్చి వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాళిందిని, ఎంపీడీవో ప్రియాంక, ఎంపీఓ ప్రియాంక, గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు తదితరులు ఉన్నారు.

## ప్రజల అవసరాలకు సరిపడా
# సమృద్ధిగా తాగునీటి సరఫరా
### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 29 (జనంసాక్షి):**
నిజామబాద్ అర్బన్ పరిదిలోని మున్సిపల్ కార్పోరేషన్ మరియు నిజామాబాద్ రూరల్ లో ప్రతి నివాస ప్రాంతం ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి. అధికారులకు సూచించారు. ప్రస్తుత వేసవిలో ఎక్కడ కూడా దాహార్తి సమస్య తలెత్తకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుదవారం నిజామాబాద్ అర్బన్ మరియు రూరల్ లో నగర ప్రజలకు మంచి నిటి కోరత రాకుండా చూడాలని అధికారులతో మంచి నిటి సరఫరా స్థితిగతులపై సమిక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో
# వసంత్ వ్యాలీ ప్రభంజనం
### వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ ఎ.బుచ్చిరెడ్డి

**కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 29 (జనంసాక్షి) :**
కరీంనగర్ హనుమాన్ నగర్ లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ ఎ.బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... మా పాఠశాల విద్యార్థులు బి. రామ్ చరణ్ 578 మార్కు సాధించగా, వి.వర్షిత 574 మార్కులు, ఏం. సౌమ్య 570 మార్కులు, టి. రమ్యశ్రీ 570 మార్కులు, కే.రిత్విక 570 మార్కులు సాధించి ప్రభంజనం సూచించారని తెలిపారు. 5 గురు విద్యార్థులకు 570 మార్కులు పైబడి రాగా, 550 మార్కులు ల పైబడి 15 మంది విద్యార్థులు సాధించారు.70 మంది విద్యార్థులకు 500 మార్కులు సాధించి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని, వంద శాతం విద్యార్థులు ఫలితాలు సాధించడంతో వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ ఎ.బుచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.





## నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలి
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి
- వరి కొనుగోలు కేంద్రాల్లో హమాలీ కొరత లేకుండా చర్యలు
- ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను 92 శాతానికి పూర్తి చేయాలి
- వ్యవసాయ శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,ఏప్రిల్ 29 (జనంసాక్షి) :**
కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ నాణ్యత ప్రమాణాలు పూర్తి చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో లోడ్ చేయాలని ఆదేశించారు.వాతావరణంలో మార్పుల కారణంగా వర్షపాతం అవకాశాలు ఉన్నందున ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా మిగతా 5లో

## రైతన్నలకు నెల రోజులే గడువు ఆ ఐడీ ఉంటేనే పథకాలు వర్తింపు



ముస్తాబాద్ ఏప్రిల్ 29( జనం సాక్షి) ఆధార్ కార్డు మాదిరిగానే ప్రతి రైతుకు 11 అంకెలతో కూడిన ఒక విశిష్ట సంఖ్యను కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకోసం 'ఫార్మర్ రిజిస్ట్రీ'ని అందుబాటులోకి తీసుకువచ్చింది. భూమి ఉన్న ప్రతి రైతు తన భూయాజమాన్య వివరాలను తన గుర్తింపు కార్డుతో అనుసంధానం చేయడం ద్వారా ఈ ఐడీని పొందవచ్చు. 2026,27 ఆర్థిక సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేసే కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, విత్తన, యంత్ర పరికరాల సబ్సిడీ వంటి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాలంటే ఈ యూనిక్ ఐడీ తప్పనిసరి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ఉన్న మొత్తం 73.82 లక్షల మంది రైతుల్లో, ఇప్పటివరకు 48.97 లక్షల మంది సుమారు 66.34 శాతం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారు. ఈ ప్రక్రియలో 79.54 శాతంతో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవగా, ఖమ్మం జిల్లా రెండో స్థానంలో ఉంది. అయితే, మేడ్చల్ 46.37 శాతం, రంగారెడ్డి 51.60 శాతం జిల్లాలు ఈ జాబితాలో చివరి స్థానాల్లో నిలిచాయి. ఆదాయపు పన్ను చెల్లించే ఉద్యోగులు మరియు అవగాహన లేని కొందరు చిన్న రైతులు ఈ రిజిస్ట్రేషన్‌పై ఆసక్తి చూపకపోవడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. భవిష్యత్తులో ఎరువుల కొనుగోలు, పంటల అమ్మకాలు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాల కోసం కూడా ఈ ఐడీని ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడానికి కేవలం నెల రోజులే గడువు ఉన్నందున, రైతులందరూ మీ-సేవ కేంద్రాల ద్వారా లేదా సంబంధిత అధికారుల సహాయంతో త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## మల్కాపూర్‌లో సింగరేణి ఉచిత మెడికల్ క్యాంప్




గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి రామగుండం ఏరియా- 1 పరిధి ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జీ. 1 జి. యం డి.లలిత్ కుమార్ సూచన మేరకు బుధవారం మల్కాపూర్ గ్రామములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపునకు మేడిపల్లి ఓసి అండ్ జిడికె 1 గ్రూఫ్ ఏజంట్ లకిడి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లకిడి రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రభావిత గ్రామమైన మల్కాపూర్ గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ వైద్య శిబిరం నిర్వహించటం జరుగుతుందని ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని తెలిపారు. ఇట్టి వైద్య శిబిరంలో వేసవి కాలం దృష్ట్యా ప్రత్యేకించి అనారోగ్య సమస్యలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. అనంతరం సీజనల్ వ్యాధులకు సంబధించి జ్వరం, జలుబు, బిపి, షుగర్, తదితర వ్యాధులకు సంబంధించి 65 మందికి పరీక్షలు నిర్వహించి, తగిన మందులను ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రములో కార్పొరేటర్ వద్దూరి రవి, డాక్టర్ కారం పద్మ, డాక్టర్ మురళీకృష్ణ, డివై.పియం నాగుల వేణు, మేడిపల్లి ఓసిపి మేనేజర్ మల్లిఖార్జున్, పర్యవరణ అధికారి వేణు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ చేసిన సిపిఐ నాయకులు : గుంటి వేణు



ముస్తాబాద్ ఏప్రిల్ 29 (జనం సాక్షి) 140 వ మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగరేసి ప్రతి గ్రామంలో జరపాలని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ నాయకులు అలివేణి బుదన్న, రామచంద్రం బాలయ్య, శంకర్ ఆనందు, రవి, కిషోర్, రాములు, శేఖర్, వీరి ఆధ్వర్యంలో పోస్ట్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ నిమిది గంటల పని హక్కు కోసం పోరాడాలని సమాన వేతనం కోసం పోరాటం చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని పరిశ్రమల ప్రైవేటుకరణలు ఆపాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకోవడమే ఈ మీడియా లక్ష్యం కావాలి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగిస్తూ యజమానులకు లాభం చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చింది దీనివల్ల ఎనిమిది గంటల పని సమయం 12 గంటలకు మారుతుంది ఇది కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు. పాత కార్మిక చట్టాల ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది మేడేను జరుపుకోవాలని చికాకు అమరవీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన హక్కులను కాపాడుకోవడానికి కార్మికులంతా సంఘటితం కావాలి. పెట్టుబడిదారీ విధానం మరియు సామ్రాజ్యవాదులు కలిసి కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి అన్ని రంగాల కార్మికులు ఏకమవ్వాలి ఈ నేపథ్యంలో ఒకటవ తేదీన ఉదయం 10 గంటలకు పోతుగల్ గ్రామ కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే బహిరంగ సభ నిర్వహిస్తున్న. ఈ బహిరంగ సభ కార్మిక వర్గం అన్ని సెక్షన్లకు సంబంధించి ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రజానీకానికి కోరుతున్నాం అన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి



ముత్తారం ఏప్రిల్ 29(జనంసాక్షి) పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి అన్నారు.బుధవారం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన విరగోని సంతోష్ నిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ నూతన ప్రవేశ గృహంలో పాల్గొని దంపతులను ఆశీర్వాదించారు.ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని ప్రజలు వాటిని సద్వినియం చేసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కం ప్రభాకర్,అకోజు అశోక్ చారి,మూగ రవీందర్,విరగోని తిరుపతి,అంజి,అంబటి కుమార్,అనిల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు .

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



మల్లాపూర్, ఏప్రిల్29(జనంసాక్షి) తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగం గా ఈ రోజు "రైతు ముంగిట్లో శాస్త్రవేతలు" (రైతుల ఇంటి వద్దకే శాస్త్రవేత్తలు)అనే నూతన కార్యక్రమాన్ని మల్లాపూర్ మండల కేంద్రం లో రైతు వేదిక లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ వ్యవసాయ నైపుణ్యాన్ని నేరుగా రైతుల పొలాలకు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది. రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడం, అధిక రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, అధిక డిమాండ్ ఉన్న పంటలను ప్రోత్సహించడం మరియు వ్యవసాయ ఆదాయాన్ని పెంచడం అని అన్నారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్త మధు బిందు, ఏ.ఈ.ఓ గజానంద్,ఉప సర్పంచ్ సోమరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూండ్ర లక్ష్మా రెడ్డి,కళ్లెం మహిపాల్ రెడ్డి, కొప్పెల కృష్ణా రెడ్డి, అనిల్ రెడ్డి,వార్డు సభ్యులు షబ్బీర్, ముత్యాల గంగా రాజం, ముప్పురి రమేష్,క్యాతం మల్లా రెడ్డి,కొప్పెల శేఖర్, కృష్ణవేణి,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత

### మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేకల సతీష్



మల్లాపూర్, ఏప్రిల్ 29(జనం సాక్షి) మండలంలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత అహర్నిశలు కష్టపడి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మల్లాపూర్ మండల బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు మేకల సతీష్ అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు సహనాన్ని కోల్పోవద్దని ఆత్మహత్యల వైపు ప్రేరేపించవద్దని విజయం కొరకు అహర్నిశలు పనిచేస్తే కచ్చితంగా విజయం మన వశం అవుతుందని ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందకుండా తిరిగి ప్రయత్నంలో బాగా చదివి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మల్లాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మేకల సతీష్ అన్నారు.

## వీణవంక మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు

వీణవంక ఏప్రిల్ 29 (జనం సాక్షి) వీణవంక తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నియోజకవర్గాల వారీగా మంజూరిలో భాగంగా వీణవంక మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయబడినదని వీణవంక మండల విద్యాధికారి ఎస్ శోభారాణి తెలియ చేసినారు.ఈ పాఠశాలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంక నందు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసినారు.ఇందులో భాగంగా బుధవారం భువనగిరి జిల్లాలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సందర్శించుటకు పులి అశోక్ రెడ్డి కు పంపించడం జరిగిందని మండల విద్యాధికారి శోభారాణి తెలియ చేసినారు.



# ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు మూడు నెలలు ఎంతో కీలకమైనందున, నీటి సరఫరా విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు చేపట్టడానికి ముందు స్థానిక ప్రజాప్రతి నిధులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా మరమ్మతులు చేపట్టే విషయాన్ని ప్రజలకు సైతం ముందుగానే తెలియజేస్తే వారు తగిన విధంగా సన్నద్ధం అవుతారని సూచించారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పక్కాగా పర్యవేక్షణ జరపాలని, తాను కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శు భ్రం చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ దిలీప్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## 100% ఉత్తీర్ణత కథలాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో

**కథలాపూర్ ఏప్రిల్ 29( జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తిర్ణత సాధించి,ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో బి.సంహిత 546/600 మొదటి స్థానంలో ,రెండవ స్థానంలో కే .నందిని 541/600 మార్కులు సాధించారు. యల్ .రక్షిత 530, ఎం.వర్షిణి 527,ః. అంజలి 519,పీ. సంజన 518,కే.వైష్ణవి 515,డి.అఖిల 514,జి . అర్చన 512,కే .నిహారిక 511,ఎం. హిందూ 509,బి.రోజా 505 మార్కులు సాధించారు.మొత్తం 12 మంది విద్యార్థినులు 500 కి పైగా మార్కులు, సాధించారు అని కే.జి.బి.వి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వి.లావణ్య తెలిపారు.విద్యార్థినుల ఫలితాల పట్ల పాఠశాల ఉపాధ్యాయినులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ,ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించిన గన్నేరువరం మండల పాఠశాలలు

**గన్నేరువరం, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**



తెలంగాణ విద్యాశాఖ ద్వారా ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో గన్నేరువరం మండలం పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి ఉత్తమ ఫలితాలను పొందినారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయుల కృషి వల్ల వంద శాతం ఉత్తీర్ణత సాధించామని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 101 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాయగా 600 మార్కులకు గాను 500కు పైగా72 విద్యార్థులు సాధించారని వారందరికీ కూడా శుభాభినందనలు తెలియజేశారు. గన్నేరువరం ఉన్నత పాఠశాలలో వైష్ణవి 559 మార్కులతో ప్రథమ స్థానాన్ని 555 మార్కులతో రెండవ స్థానాన్ని పొందినారని మండల విద్యాధికారి తెలియజేసినారు. విద్యాధికారి రామయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో మండల తహసిల్దార్, ఎంపీడీవో చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను సన్మానించినారు. జిల్లాలో వంద శాతం ఫలితాలు సాధించిన మండలంగా గన్నేరువరం మండలం నిలవడం చాలా సంతోషం ఇచ్చిందని తహసీల్దార్ కనుకయ్య పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన మండల విద్యాధికారి మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వంద శాతం సాధించిన మండలంగా రికార్డు గత రెండు సంవత్సరాలుగా పొందుతున్నందుకు మండల విద్యాధికారి రామయ్య ని తహసీల్దార్ కనుకయ్య సన్మానించారు.

## అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసిన లక్ష్మణ్

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎడ్ల లక్ష్మణ్ బుధవారం అత్యవసర పరిస్థితిలో 17 రోజుల చిన్నారికి రక్త దానం చేసి ప్రాణాలను కాపాడాడు. బిఆర్ఎస్ యూత్ నాయకుడు లక్ష్మణ్ 30వ సారి రక్త దానం చేశాడు. చందుర్తి మండలంలోని నర్సింగపూర్ గ్రామానికి చెందిన కానపురం రాజేష్ అనే వ్యక్తికి చెందిన 17 రోజుల చిన్నారి ప్లేట్‌లేట్స్ తగ్గిపోవడంతో రక్తం అవసరం ఉందని తెలియగానే తన స్నేహితులతో కలిసి మంగళవారం రాత్రి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి ప్లేట్‌లేట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తాను ఎల్లాప్పుడు రక్తదానం చేయడానికి ముందుంటానని ఒక్క ఫోన్ కాల్ రాగానే స్పందిస్తానని, సామాజ సేవలో పాల్గొంటానని ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణానికి కొత్త జీవితమని అన్నారు. రక్త దానం చేసిన లక్ష్మణ్‌లు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

## పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

### పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులదే పైచేయి..

**చిగురుమామిడి ఏప్రిల్ 28(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో చిగురుమామిడి మండలంలోని 295 విద్యార్థులకు కాను 292విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మండలంలో 99శాతం ఉత్తీర్ణత కాగా అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి నట్లు మండల విద్యాధికారి సిహెచ్ జయ పద తెలిపారు.మండలంలోని ఇందుర్తి, రేకొండ, చిగురుమామిడి బొమ్మనపల్లి, నవాబుపేట, ముల్కనూర్, ముదిమాణిక్యం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో పదో తరగతి చదివిన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అలాగే సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 95శాతం రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అంతే కాకుండా చిగురుమామిడి మం డల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 100 శాతం, అలాగే ముల్క నూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ కు చెందిన అశ్వంత్ రెడ్డి 600 మార్కులకు గాను 562





మార్కులు ,ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మెహబి 543మార్కులు సాధించి నట్లు తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులకు మండల విద్యాధికారి జయప్రద శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.

## పదిలో సత్తా చాటిన విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

### 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విజ్ఞాన్ పాఠశాల

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29, (జనంసాక్షి) :**




ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు బుధువారం వెలువడిన 10 పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. సింగర్ పూజ 583, పందిర్ల సహ్రస 583, సద్ది సంజన 581, గోలిపల్లి వర్షిత్ రెడ్డి 580, హర్షిని 579, అక్షరసాహిత 577, హసినీ 577, సాత్విక 576, అలేఖ్య 572, వినంబ్ర 571, శివసాయి 569, శరణ్య 568, జోహా 565, ధనుజ 564, సానియా 561, సాధించడమే కాకుండా పరీక్ష రాసిన విద్యార్థులందరూ అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ 64 మంది తమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి మండలంలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. పదిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరు పై చదువులలో కూడా ఇలాగే మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల, గురువుల ఆశయాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల డైరెక్టర్లు నయిమా, అష్రఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్ కుమార్, పిఈటిలు భరత్ కుమార్, రాకేష్, దివ్య, ఉపాధ్యాయులు పాసైన విద్యార్థులందరిని అభినందించారు



## ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సాంబయ్యపల్లి సర్పంచ్

**గన్నేరువరం, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**

గన్నేరువరం మండలంలోని సాంబయ్యపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం రమ్య ఉదయ్ రెడ్డి ఎన్నికల్లో తనని గెలిపిస్తే గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ పెళ్లికి పెళ్లి కానుకగా 10,116 రూపాయలను అందిస్తానన్న హామీని నిలబెట్టుకున్నారు. బుధవారం గ్రామానికి చెందిన కళ్లెం గంగారెడ్డి సత్తవ్వ ల కూతురు లక్ష్మి వివాహానికి పెళ్లి కానుకగా రూ. 10,116 లను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా సర్పంచ్ గడ్డం రమ్య ఉదయ్ రెడ్డి అందజేశారు. ఎన్నికల హామీని నిలబెట్టుకున్నందుకు గ్రామస్తులు సర్పంచ్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, గువ్వ విరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**కథలాపూర్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త సుజాత మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు పై,తక్కువ యూరియా వాడకం, నానో యూరియా , నానో డి ఎ పి వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం,పచ్చిరొట్ట పంటల సాగు,నేల ఆరోగ్యం ,అలాగే వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల వ్యవసాయ అధికారి కె.యోగితా,వ్యవసాయ విస్తరణ అధికారి కె మౌనిక,బొమ్మెన గ్రామ సర్పంచ్ చిందం సుధాకర్,ఉప సర్పంచ్ పిడుగు తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు , క్లస్టర్ గ్రామాల రైతులు,మహిళా రైతులు , ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులు పాల్గొన్నారు.

## ఆదివారహస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ విజయరమణారావు సతీమణ



**మంథని, ( జనంసాక్షి )** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివారహ స్వామిని బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు సతీమణి పావని, వారి కూతురు వైష్ణవి తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్ వారిని శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామానుజచార్యులు, ఇనగంటి మురళి మనోహర్ రావు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆదివరాహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్‌కు ఘన సన్మానం



**మంథని, ( జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ఆదివరాహ స్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ముస్త్యాల దామోదర్ ను బుధవారం ఆలయ ఆవరణలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నం రాంచంద్రం గౌడ్, మాజీ వైస్ చైర్మన్ ఇనగంటి మురళి మనోహర్ రావు, కమాన్ పూర్ మండల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు అనవేన శ్యామల సదయ్య, కొంతం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన మైనారిటీ గురుకులాల సమ్మర్ స్ప్లాష్ స్పోర్ట్స్ మీట్



**గోదావరిఖని, జనంసాక్షి:** ఉమ్మడి జిల్లా మైనారిటీ గురుకులాల జోనల్ సమ్మర్ స్ప్లాష్ స్పోర్ట్స్ మీట్ -2026 ముగింపు వేడుకలు బొమ్మకల్ లో గల కరీంనగర్ బాయ్స్ -1(సి.ఈ.ఓ )లో ప్రిన్సిపాల్ వీర్ల మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించా రు. ఈ నెల 17న ప్రారంభం అయిన ఇట్టి సమ్మర్ స్ప్లాష్ స్పోర్ట్స్ మీట్ కు ఉమ్మడి జిల్లా నుండి పది గురుకులాల నుండి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి వివిధ రకాల స్పోర్ట్స్ లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా మైనారిటీ గురుకులాల ఆర్. ఎల్ .సి రమేష్ హత్కార్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టిపెడు తూనే శారీరక మానసిక ధృడత్వాన్ని పెంపొం దించే క్రీడలకు సైతం ప్రత్యేకతను ఇవ్వాలనీ కోరారు.క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూ డా రాణిస్తే రాబోయే రోజు లలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు చురుకుదనంగా, ఆరోగ్యంగా ఉండటానికి క్రీడ లు కూడా ఎంతో దోహదపడుతాయని తెలిపారు. మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని, క్రీడలు క్రమశిక్షణ, సమయపా లన, జట్టు భావన వంటి మంచి లక్షణాలను అభివృద్ధి చేస్తాయి. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతా యి. అందువల్ల ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు సమయం కేటాయించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి సూచించారు. అనంతరం అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, తదితర పోటీలు నిర్వహించబడిన విజేతలకు బహుమతులు అందజేశా రు. ఈ కార్యక్రమానికి ఉర్దూ ఆఫీసర్ అఖీల్ పాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయ పర్యవేక్షకురాలు యమున, విజిలెన్సు అధికారులు అక్రమ్ పాషా, ఇంతియాజ్, అకాడమిక్ కో ఆర్డినేటర్ మహమ్మద్ మీరాజ్, ప్రిన్సిపాళ్లు డాక్టర్ పిడిశెట్టి సంపత్, కె.సురేష్, పి.చంద్రమోహన్, మరియు పీడీలు, పి.ఈ.టి లు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్ విద్యార్థుల ఘన విజయం

### అభినందించిన ఆర్.జి-1 జిఎం డి.లలిత్ కుమార్

**గోదావరిఖని, జనంసాక్షి :** ఏప్రిల్-2026లో జరిగిన పదవ తరగతి ఫలితాలలో గోదావరిఖనిలోని సెక్టార్-×× సింగరేణి కాలరీస్ హైస్కూల్ (ఎయిడెడ్) విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. మొత్తం 97.87% ఉత్తీర్ణతతో పాఠశాల తన విజయ పరంపరను కొనసాగించింది. మొత్తం హాజరైన వారు: 47 మంది, ఉత్తీర్ణత సాధించిన వారు: 46 మంది, శతశాతం అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం.పాఠశాల టాపర్లు:పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:ఆర్ల వశ్యాలిక - 545,గుంటుక సిరివల్లి - 538,పుట్టా శివ చరణ్ -527, ఓరుగంటి మేధాశ్రీ - 524, రేపాల శ్రీవల్లి - 506,బవండ్లపల్లి వినుత వర్ధిని -502,తలారి అభిషేక్ -- 502, విద్యార్థుల ఈ ఘన విజయంపై ఆర్.జి-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను, వారికి వెన్నుదన్నుగా నిలిచిన



తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా, నాణ్యమైన విద్యను అందిస్తూ 100% ఫలితాల కోసం కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు సంతోష్, ఉపాధ్యాయ బృందాన్ని (ఏ.శశికళ, హెప్సిబా, బి. కల్యాణి, తిరుమల, రేష్మ, ఎం.టి. స్వర్ణలత, జె. శ్రీలత, కె.వి. సుజాత, టి. శ్రీలత) ను ఆయన కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## మండలంలో ఎస్ఎస్సిల టాపర్ నిలిచిన విద్యార్థి



**రుద్రంగి ఏప్రిల్ 29 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎస్ఎస్సి ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థి టీ.రక్షిత 545 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ మంకు వనిత అభినందించారు. అలాగే పాఠశాలలో 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శు భాకాంక్షలు అభినందనలు తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో నీ విద్యార్థి మండల టాపర్ గా నిలవడంతో స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, నాయకులు అధికారులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు



**ముస్తాబాద్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మండల టాంపరింగ్ నిలిచారు. నామాపూర్ జెడ్ పి హెచ్ పాఠశాల విద్యార్థిని బి, ప్రణవి 576 మార్కులు సాధించి మండల టాంపరింగ్ గా నిలిచారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థులు వి లాస్య, 550, ఆర్ భావన 549 ఎన్ రితిక 546, మార్కులు సాధించారు.

## కెసిఆర్ కప్ క్రికెట్ టోపీ

### పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**గంభీరావుపేట ఏప్రిల్ 28 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు 13 ఎంపీటీసీ గ్రామాలకు కెసిఆర్ క్రికెట్ కిట్లను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఉపసర్పంచ్, కమలాకర్ రెడ్డి, పెద్ద వేణి వెంకట యాదవ్, వివిధ గ్రామాల యువకులకు అందించారు. యువకులు పక్కదారి పోకుండా ఆటల వల్ల ఆరోగ్యంగా దృఢంగా ఉండాలని మానసిక ఉల్లాసం ఆరోగ్యంగా, ఉంటుందని, తెలిపారు

ఒక సంకల్పంతో కేసిఆర్ క్రికెట్ కిట్లను అన్ని గ్రామాలకు అందించడం జరిగింది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తో పాటు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్, బాబు, సీనియర్ నాయకులు లింగం యాదవ్, గందడపు రాజు, యువకులు పాల్గొన్నారు

## గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ



**బోధన్, ఏప్రిల్ 29 ( జనంసాక్షి ) :**

నిజామాబాద్ జిల్లా బోధన్ ఎక్సైజ్ పరిదిలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారుల అద్వర్యంలో బుధవారం కాటమయ్య కిట్ల పంపిణీ చేశారు. ఇందులో భాగంగా సుశిక్షితులైన మాస్టర్ ట్రెయినర్స్ చే గీత కార్మికులకు కాటమయ్య కిట్లను వాడే విధానం గురించి శిక్షణ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అదనపు అధికార నర్సయ్య మాట్లాడుతూ, గీతా కార్మికులు విదిగా కిట్లను ధరించి గీత వృత్తిని నిర్వంచుకొని ఉపాధి పొందుతూ ప్రాణా లను రక్షించుకోవాలని తెలుపడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే కాటమయ్య కీట్లు సభ్యత్వం ఉన్న ప్రతి గీతా కార్మికుడికి దశలవారీగా అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాకి చెందిన ట్రైనర్ జాగిరి అంజి గౌడ్, పొన్నం వెంకటేష్ గౌడ్, ఇళ్లందుల అంజిబాబు గౌడ్ లు శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బోధన్ ఎక్సైజ్ సిబ్బంది మరియు బీసీ వెల్ఫేర్ సిబ్బంది స్థానిక గౌడ సంఘం నాయకులు గంగాధర్ గౌడ్, మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం బోధన్ డివిజన్ అధ్యక్షులు నాగుల రవి శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మరియు వర్ని ,మోస్రా, గ్రామాలకు చెందిన నలభై ఐదు మందికి శిక్షణ ఇచ్చి కిట్లు పంపిణీ చేశారు.



## ఆదర్శ పాఠశాలలో మెరుగైన ఫలితాలు

**సిరికొండ ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

సిరికొండ మండలం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదో తరగతి ఫలితాలు విశేషంగా నమోదయ్యాయి. ఈ పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది. మొత్తం 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 75 మంది ఉత్తీర్ణులవడం గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభలో గాండ్ల అభిజ్ఞ 572 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ఆమెను అనుసరించి మాలవత్ యువరాజ్ 563 మార్కులు, ప్రణిత 560 మార్కులు, శ్రీజ 559 మార్కులు సాధించి అగ్రస్థానాల్లో నిలిచారు. ముఖ్యంగా, ఈసారి 49 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది. ఈ విజయానికి కారణంగా ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం ముఖ్యమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. టాపర్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ విజయంపై పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను అభినందించారు.



## బరిగెలపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు..

### ముదిరాజ్,యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఐక్యత బోనాలు..

**చిగురుమామిడి ఏప్రిల్ 28 (జనంసాక్షి):**

సల్లంగా సూడో పోచమ్మ తల్లి అంటూ మండలంలోని గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బరిగెలపల్లిలో ముదిరాజ్ సంఘం,యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఐక్యత బోనాలను బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనం నెత్తిన పెట్టుకొని డప్పు చప్పులు శివసతుల పూనకాల మధ్య గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు కుల సంఘాల ఆధ్వర్యంలో ఐక్యతతో అందరూ కలిసి పోచమ్మ బోనాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బరిగెల లక్ష్మణ్,సందవేని సంపత్,ముక్కెర శ్రీనివాస్,గట్టు బాబు,ముక్కెర రాజు,బరిగెల చిన్నకొమురయ్య,బరిగెల వెంకయ్య,ముక్కెర ఐలయ్య,అన్నవేని శ్రీనివాస్, బరిగెల చొక్కయ్య, బరిగెల శ్రీకాంత్,నీర్ల శ్రీనివాస్,గట్టు కిష్టస్వామి,బరిగెల రాజయ్య, పెసరు కుమార్,నూనె కుమార్,దుబ్బుల సంపత్,బరిగెల సదానందం,గోనెల రాజు, అన్నవేణి మల్లయ్య,బరిగెల శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**శంకరపట్నం ఏప్రిల్ 29 జనంసాక్షి**

శంకరపట్నం మోడల్ స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించింది. 91 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఇజ్జిగిరి ఇందు 571 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. వనపర్తి సిరి చందన 569, మొలంగూరి వరుణ్ తేజ 568 మార్కులతో తరువాత స్థానాల్లో నిలిచారు. 500కు పైగా మార్కులు 44 మంది, 550కు పైగా 12 మంది సాధించారు. ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.

## 10వ తరగతి 2026 ఫలితాలలో సిరికొండ మండలం సత్యశోధక్ పాఠశాల విజయభేరి

**సిరికొండ ఏప్రిల్ 29 (జనంసాక్షి)**




సిరికొండ మండలం లోని సత్యశోధక్ పాఠశాలలో విద్యా ర్థులు 10వ తరగతి 2026 ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు. నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రతిభను చాటుకున్నారు. పాఠశాలకు చెందిన కె. శ్రీనిధి 576/600 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, డి. శ్రీజ 572/600, కె. హర్షిత్ 571/600, ఎ. శ్రీకాంత్ 570 మార్కులు సాధించి మెరిసారు. అలాగే 550కి పైగా మార్కులు 37 మంది విద్యార్థులు, 500కు పైగా మార్కులు 80 మంది విద్యార్థులు సాధించడం విశేషం. మొత్తం 89 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై వందశాతం (89/89) ఫలితాన్ని నమోదు చేయడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల నిరంతర కృషి, పట్టుదల, లక్ష్యసాధనపై ఉన్న దృఢ నిబద్ధతకు ఈ ఫలితాలు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. ఉపాధ్యాయుల సమర్థ బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని వికసింపజేయడంలో సత్యశోధక్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను నిరూపించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. టాపర్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య గారు,వైస్ ప్రిన్సిపాల్ గంగారెడ్డి గారు మరియు యాజమాన్యం అభినందిచారు.

## యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా మల్లేష్ యాదవ్



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29, (జనంసాక్షి) :**

ఎల్లారెడ్డిపేట మండల యాదవ సంఘం అధ్యక్షునిగా రాగట్లపల్లి గ్రామానికి చెందిన మందాటి మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ రాజన్నసిరిసిల్ల జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఏటి యదవ్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలో యాదవుల సంక్షేమం కోసం కృషి చేయాలని మల్లేష్ యాదవ్‌కు సూచించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో యాదవులు ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలైన తమ దృష్టికి తీసుకురావాలని యాదవులు సంక్షేమం కోసం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి గొర్రెల, మేకల పెంపకానికి అందేవిధంగా, సామూహిక గొర్రెల షెడ్లనిర్మాణం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఏటి యాదవ్ వెంట అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు బాలరాజు యాదవ్, రాగట్లపల్లి మాజీ ఉపసర్పంచ్ మందాటి సతీష్ యాదవ్, మానుక సురేష్ యాదవ్, ఉపసర్పంచ్ మందాటి రాము యాదవ్, నేతేట్ల సురేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మందాటి లక్ష్మణ్, మందాటి నాగరాజు యాదవ్, మందాటి అనిల్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలు విడుదల

- జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద
- జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదు..

**రాష్ట్రస్థాయిలో 16వ స్థానం**



**పెద్దపల్లి,ఏప్రిల్ 29(జనంసాక్షి) :**

జిల్లాలో 2026 పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో మొత్తం 7,488 మంది విద్యార్థులు (బాలురు 3674, బాలికలు 3814) హాజరుకాగా, వారిలో 7,316 మంది (బాలురు 3566, బాలికలు 3750) ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదైందని, రాష్ట్ర స్థాయిలో పెద్దపల్లి జిల్లా 16వ స్థానాన్ని కైవసం చేసుకుందని ఆమె వెల్లడించారు. పదవ తరగతి ఫలితాల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, విషయ బోధన ఉపాధ్యాయు లకు, పాఠశాల విద్యాశాఖ సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సీనియర్ కార్యకర్త మృతి పట్ల బీజేపీ నేతల సంతాపం



**సిరికొండ, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**

భారతీయ జనతా పార్టీ ఇందూరు జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ కులచారి పటేల్ సిరికొండ గ్రామాన్ని సందర్శించి, పార్టీ సీనియర్ కార్యకర్త అయినాల ఓడ్డన్న గారి అకాల మరణం పట్ల తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓడ్డన్న గారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ అపూర్వ నష్టాన్ని భరించేందుకు ధైర్యం చెప్పారు. ఓడ్డన్న గారు పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన లాంటి నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అలాగే, బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఓడ్డన్న గారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,మాజీ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, కర్క గంగారెడ్డి, రంజిత్ రెడ్డి, దర్పల్లి బాబురావు మరియు బీజేపీ యువ నాయకులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న సిబ్బందికి సన్మానం

**కమ్మర్పల్లి ఏప్రిల్ 29(జనంసాక్షి)**

కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ నరేందర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, అప్సర్ కానిస్టేబుల్ వసుధ,సర్జన్ కుమార్,చైతన్య,నవీన్ చంద్ర,నందకిషోర్ లుబదిలీలో భాగంగా వెళుతున్న వారికి బుధవారం రోజున పోలీస్ స్టేషన్లో జీ.అనిల్ రెడ్డి తోటి సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న సిబ్బంది మండలంలో శాంతి భద్రతలో పరిరక్షణలో చేసిన సేవలు మరవలేనివని గుర్తు చేశారు.ఎక్కడ విధులు నిర్వహించిన క్రమశిక్షణ అంకితభావంతో పని చేయాలి అని సూచించారు.విధి నిర్వహణలో చురుగ్గా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లింబాద్రి,రాజు, పోతన్న సిబ్బంది పాల్గొన్నారు.

### పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన విజయ్ విద్యార్థులు

**ఆర్మూర్, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**




2025-26 సంవత్సరానికి గాను పదో తరగతి పరీక్షల్లో 28 మంది విజయ్ హైస్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతను సాధించారు.వీరిలో మోతె లౌక్య 600 మార్కులకు గాను 536 మార్కులు, మట్టెల సమిక-525 మార్కులు సాధించారు. మిగితా 26 మంది విద్యార్థులు 100 % ఉత్తీర్ణత సాధించగా వీరిలో 7 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించడం గమనార్హం.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు,వీరికి విద్యను అందించిన ఉపాధ్యాయ బృందానికి విజయ్ పాఠశాల వ్యవస్థాపకురాలు డా.అమృతలత,కరస్పండెంట్ టి.కవితా దివాకర్, ప్రిన్సిపాల్ జి.రమాదేవి అభినందనలు తెలిపారు.



M SANVIKA 576/600 | D HARSHIKA 573/600 | T RASHMIKA 573/600 | V HARSHINI 572/600 | A SATHVIKA 570/600

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థినిలు

**మల్యాల ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

తాటిపెల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు బుధవారం వెలువడిన 10వ తరగతిఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఎం శాన్విక 576/600 మొదటి ర్యాంక్,డి హర్షిక,టి రష్మిక 573/600 రెండవ ర్యాంకు సాధించారని,మొత్తం74 మంది విద్యార్థినిలకు 72 మంది ఉత్తీర్ణులైనట్లుగా ప్రిన్సిపాల్ మానస తెలిపారు.

## ఓటర్ కార్డులను అప్డేట్ చేయించుకోండి

### ఆర్మూర్ తహసిల్దార్ సత్యనారాయణ

**ఆర్మూర్, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**



ఆర్మూర్ మండలంలోని ఓటర్ కార్డు దారులు స్వచ్ఛందంగా వారు,వారి కుటుంబ సభ్యుల వివరాలను ఎస్ఐఆర్ లో అప్డేట్ చేయించుకోవాలని ఆర్మూర్ తాహసిల్దార్ సత్య నారాయణ స్పష్టం చేశారు.సన్నాహక ఓటర్ మ్యాపింగ్ లో భాగంగా ఇప్పటికే గ్రామాలలో బూతు లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ వివరాలను అప్డేట్ చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఆర్మూర్ మండలంలో సుమారు 55% ఓటర్ల శాతం అప్డేషన్ పూర్తయిందన్నారు.ఓటు హక్కుదారులు స్వచ్ఛందంగా వారి వారి కుటుంబ సభ్యుల ఓటర్ ఐడి వివరాలను ఆన్లైన్లో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వహిస్తూ ముందస్తు ప్రత్యేక ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సహకరించాలన్నారు.

## పదవ తరగతిలో కాంతి విద్యార్థుల 100% ఉత్తీర్ణత

ఆర్మూర్, ఏప్రిల్ 29 (జనంసాక్షి):



ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ కాంతి హై స్కూల్ పదవ తరగతి పరీక్షల్లో వెలువడిన ఫలితాల్లో విద్యార్థిని,విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు,ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాలకే గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ వేల్పూర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల,ఫలితాలు, విజయ పరంపర మరోసారి నిరూపించబడ్డాయని చెప్పారు.కాంతి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని మమ్ము చేయదన్నారు.





## ఎస్ఎస్సీ ఫలితాలలో ఆర్కిడ్స్ విద్యార్థుల విజయ ప్రస్థానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (జనంసాక్షి)**






2025?26 విద్యాసంవత్సరానికి గాను విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాలలో కామారెడ్డి కేంద్రంలోని ఆర్కిడ్స్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఆర్. కార్తీక 582 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే కె. నిత్యశ్రీ 581 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. పి. భవ్య 577 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది.అదేవిధంగా ఆర్కిడ్స్ పాఠశాల వంద శాతం ఫలితాలను సాధించి మరోసారి తన ప్రతిష్టను చాటుకుంది. ఎస్ఎస్సీ విద్యార్థుల్లో 84 శాతం మంది 500కు పైగా మార్కులు సాధించి విజయభేరి మోగించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ చెప్యాల గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్స్ మర్రి సదాశివ రెడ్డి, భూలక్ష్మి, వసంత, మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు శ్రేయోభిలాషులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇందిరమ్మతో ప్రభుత్వానికి నింద..

### - రాజకీయ నాయకుల అండా.. అధికారుల ప్రమేయమా..

**ఆర్మూర్, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**



పేదల సంక్షేమం కోసమే పని చేయాల్సిన అధికారి, రాజకీయ నాయకులకు అండగా నిలిచి ప్రభుత్వ స్థలాన్ని ఇందిరమ్మ ఇల్లుతో కబ్జా చేస్తున్న ఘటన ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే.. పిప్రి గ్రామం ఇందిరానగర్ ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసుకున్నారు. లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇల్లు ప్రారంభానికి రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరైనారు. అప్పటివరకు బాగానే ఉన్నా సదరు లబ్ధిదారుడు ప్లాట్ నెంబర్ 87 లో ముగ్గు పోయాల్సి ఉండగా ప్రభుత్వ స్థలంలో ముగ్గు పోయించాడు. సదరు లబ్ధిదారుడు అధికారులను తప్పుదోవ పట్టించాడా లేదా రాజకీయ నాయకుల అండదండలతో, అధికారుల ప్రమేయంతోనే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ముగ్గు పోసాడా అనేది ఖరారు కావాల్సి ఉంది. ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టడం ఇంతవరకు సమంజసం అని ఆ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లో ఇలాంటి తప్పుదాలు అధికారులకే కళంకం తెచ్చేలా ఉంది.ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణాన్ని నిలిపివేసి నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.



## మూడు దశాబ్దాల నమ్మకం - 30 సంవత్సరాల అప్రతిహత విజయం

### విజయ సాయి విద్యార్థుల ప్రతిభ

**బోధన్, ఏప్రిల్ 29 ( జనంసాక్షి ) :**

అక్షర నేర్పడం అంటే కేవలం చదువు చెప్పడమే కాదు ఒక తరాన్ని తీర్చిదిద్దడం అని చాటారు విజయసాయి విద్యా సంస్థల యాజమాన్యం. దీనికి ప్రత్యక్ష నిదర్శనం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ సాయి విద్యార్థులు సాధించిన అఖండ ఘనవిజయం. ఎస్.భవాని 587, ఎ. సాయి దీక్షిత్ 587, ఎం. మహేశ్వరి 586, ఎస్. జాజిలీ రెడ్డి 582, షాహిరా కౌనిన్ 581 మార్కులు సాధించి బోధన్ డివిజన్ లోనే ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. సబ్జెక్ట్ వారిగా వందకు వంద తెలుగు - 03, మ్యాథమెటిక్స్ - 15, సోషల్ -01 లో సాధించడం జరిగిందన్నారు. విద్యార్థుల కొరకు అహర్నిశలు కృషి చేసిన అధ్యాపక బృందానికి, విజయానికి కారకులై, నమ్మకం ఉంచి మా పిల్లలను మా పాఠశాలలో చేర్పించినందుకు తల్లిదండ్రులకు ఎస్.కృష్ణమోహన్, ఐ.ఆర్.చక్రవర్తి లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.









## నెరవేరిన 30 సంవత్సరాల స్వంతింటి కల

**ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎంపీడీవో రాజేందర్, తాసిల్దార్ మారుతి రెడ్డి, సర్పంచ్ మల్లు గారి పద్మ..**

**గంభీరావుపేట ఏప్రిల్ 29 (జనంసాక్షి);**
గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన సొంత ఇల్లు లేక చాలామంది నాన అవస్థలు పడుతూ కాలం వెళ్లదీసినారని ఒక్క ఇల్లు కూడా గత ప్రభుత్వ హయాం లో మంజూరు కాలేదని సర్పంచ్ మల్లు గారి పద్మఅన్నారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎంపీడీవో రాజేందర్, తాసిల్దార్ మారుతి రెడ్డి,గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్, బుధవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని దోషాలగూడెం చెందిన, టేకుమల్ల నాగలక్ష్మి, గాదం రేణుక, లబ్ధిదారులతో కలుపుకొని ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం లో చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపిన సారె చీరె లను సర్పంచ్ చేతులమీదుగా, అందించారు, అనంతరం ఎంపీడీవో రాజేంద్ర మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ కాలం వెళ్ళదేశారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరై సంవత్సరం లోపే నిర్మించుకొని ఈరోజు గృహప్రవేశం చేయడము హర్షినియమన్నారు. తాసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ, పేదింటి వారికి నెరవేరిన కళ అని, తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హమీద్, మాజీ జెడ్పీటిసి మల్లు గారి నర్సాగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మల్యాల రాజ్వీర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు, వేషాల వెంకటి, లక్కం నాంపల్లి, మార్కెట్ డైరెక్టర్లు, కోట లింగం, ఎడవైన ప్రభాకర్,సీనియర్ నాయకులు అక్క పెల్లి బాలయ్య, నిశాంత్,సోషల్ మీడియా రాజశేఖర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చయ్య కుంటలోకి ఎల్లంపల్లి నీటిని విడుదల చేసిన నాయకులు

రుద్రంగి ఏప్రిల్ 29( జనం సాక్షి)
రుద్రంగి మండల కేంద్రానికి చెందిన అచ్చయ్య కుంట చెరువు నింపడానికి ఎల్లంపల్లి నీటిని విడుదల కు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు స్థానిక నాయకులు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఈ సంవత్సరం నాలుగవసారి ఎల్లంపల్లి నుండి నీటిని మల్యాల పంప్ హౌస్ ద్వారా రుద్రంగికి విడుదల చేయడం జరిగిందని,నాగారం చెరువు ఇప్పుడు అచ్చయ్య కుంటకు నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు.అచ్చయ్య కుంటకు నీరు చేరడానికి కాలువను స్థానిక నాయకులు మరమ్మత్తులు చేశారు.రుద్రంగికి నాలుగవసారి ఎల్లంపల్లి ద్వారా నీరు రావడం రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నీటి విడుదలకు కృషిచేసిన మరియు మూడు రోజులపాటు విద్యుత్ ను సరఫరా చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ పున్నూరు శ్రీనివాస్, కామిరే శంకర్, తర్రే మనోహర్, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, కట్కూరి దాసు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



### 10వ,తగరగతిలో 100% ఉత్తీర్ణతతో

## జిల్లా లో మండలం అగ్రస్థానం

**మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి**



**మల్లాపూర్, ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
పదవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల చేసిన ఫలితాలలో మల్లాపూర్ మండల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్. అనుష్క 574,.అనువంశిక 573,ఆర్.రిశిఖ 572 జిల్లాలో అగ్రస్థానంలో 100% ఉతీర్ణత సాధించి మండలం విద్యారంగంలో అగ్రగ్రామిగా నిలిచిందని ఇందుకు అహర్షలు కృషీ చేసిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,ప్రధానోపాధ్యాయు లకు, మంచి ప్రణాళిక తో ప్రోత్సహించిన జిల్లా విద్యాధికారి రాముకి , జిల్లా పాలనాధికారి సత్య ప్రసాద్‌కి కృతజ్ఞతలు , విద్యారులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన మండల విద్యాధి కారి దామోదర్ రెడ్డి , అలాగే మండలంలోనిపది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు మొగిలిపేటకు చెందిన అనుష్క 574 మార్కులతో,అనువంశిక 573 మార్కులతో రిశిఖ 572 మార్కులతో వరుసగా ప్రథమ , ద్వితీయ , తృతీయ స్థానాలు పొందారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**రుద్రంగి ఏప్రిల్ 29 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగా నరసయ్య, తుమ్మనపల్లి నరేందర్, పుట్టుకపు మహిపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాతారం జడ్పీహెచ్ఎస్ 100% శాతం ఉత్తీర్ణత



**మల్లాపూర్ ఏప్రిల్29 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణతతో మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్, సాతారంలో మొదటి ర్యాంక్ శివరాత్రి శ్రావ్య 562,రెండవ ర్యాంక్ లు కడార్ల అమూల్య 553,మోత్కూరి శ్రీమిత 553 ,22 మంది విద్యార్థులకు 500 మార్కులు సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ శ్రీహరి తెలిపారు. విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పోతవేణి నారా యణ గౌడ్, పాలకవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో రుద్రంగి విద్యార్థుల ప్రభంజనం

**రుద్రంగి ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలో టాపర్ గా నిలిచిన విద్యార్థి కేజీబీవీ పాఠశాలకు చెందిన టి.రక్షిత 545 అలాగే వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన బి.రక్షిత 544 అలాగే ఆ పాఠశాలలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తృతీయ స్థానంలో కేరళ హై స్కూల్ కు చెందిన విద్యార్థి 538 యశస్వి ని అలాగే మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్. కీర్తన 490 మార్కులు సాధించగా ఆ పాఠశాలలో 95 శాతం ఉత్తీర్ణులయ్యారు.మానాల ఉన్నత పాఠశాల లో లింగేశ్వరి 480 మార్కులు సాధించగా ఆ పాఠశాలలో 84 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో మండల నాయకులు ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఎంఈఓ రామకృష్ణ, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సమ్మిరెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నాయకులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.కాగా కస్తూర్బా, కేరళ, కృష్ణవేణి పాఠశాలలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంఈఓ రామకృష్ణ ఇట్టి ఫలితాలను మీడియాకు ప్రకటించారు.

## 10 వ తరగతి ఫలితాల్లో నారాయణ పాఠశాల ప్రభంజనం

**○ జిల్లా టాపర్‌గా కొండ్ర దీక్షిత.. ○ స్టేట్ ఐదవ ర్యాంకు సాధించిన ఖని నారాయణ పాఠశాల..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
విద్యారంగంలో తన అప్రతిహత విజయయాత్రను కొనసాగిస్తూ, గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాల మరోమారు సత్తా చాటింది. పదో తరగతి ఫలితాల్లో నారాయణ పాఠశాలకు చెందిన కొండ్ర దీక్షిత 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి, పెద్దపల్లి జిల్లా ప్రథమ ర్యాంక్ కైవసం చేసుకుంది.?విజయాల పరంపర ?గడిచిన ఐదేళ్లుగా గోదావరిఖని టౌన్ టాపర్‌గా నిలుస్తూ వస్తున్న నారాయణ పాఠశాల, ఈ ఏడాది ఏకంగా జిల్లా స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించి తన రికార్డును తానే తిరగరాసింది. ?విజయంలో కీలక పాత్రధారులు?ఈ అద్భుత విజయానికి కారకులైన ప్రతి ఒక్కరినీ యాజమాన్యం అభినందించింది. ముఖ్యంగా ఈ సక్సెస్ వెనుక ఉన్న డిజిఎం.వెంకట రమణారెడ్డి, ఏజిఎం. అన్నం చైతన్య రావు, ఆర్.ఐ. సత్యం రావు, హై స్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ రజని,అకాడమిక్ డీన్ ఆంజనేయులు, హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ?వీరి పర్యవేక్షణ, ప్రణాళికాబద్ధమైన బోధన వల్లే విద్యార్థిని, విద్యార్థులు ఈ స్థాయి మార్కులు సాధించగలిగిందని వారు పేర్కొన్నారు. తల్లిదండ్రుల హర్షం దీక్షిత సాధించిన ఫలితంతో తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని ప్రాంతంలో నారాయణ విద్యాసంస్థలపై మాకున్న నమ్మకాన్ని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి అని నాణ్యమైన బోధన, క్రమశిక్షణే మా బిడ్డను జిల్లా టాపర్‌గా నిలబెట్టాయి అని వారు ఆనందాన్ని పంచుకున్నారు. గోదావరిఖని నారాయణ పాఠశాల విజయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. విద్యార్థిని విద్యార్థులు విజయాన్ని సాధించినందుకు పాఠశాల యాజమాన్యం ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు తో పాటుగా ప్రిన్సిపల్ ఏ రజిని, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వరి ధాన్యం కొనుగోలులో గింజ కటింగు ఉండదు

## - మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు - కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వం

## - ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు






**సుల్తానాబాద్,ఏప్రిల్ 29(జనంసాక్షి) :** మండలంలోని రేగడిమద్దికుంట గ్రామంలో బుధవారం సింగిల్ విండో, ఐకేపీ హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లు మక్కల కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400/- మద్దతు ధర నిర్ణయించిందన్నారు. రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 22 వేల ఎకరాల్లో రైతులు మక్కాజొన్న పంటను సాగు చేశారని, దానికి అనుగుణంగా కొనుగోలు చేపడతామని హామీ ఇచ్చారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లు అధికారంలో ఉండగా 40 కిలోల బస్తాకు ఐదు కిలోల నుంచి పది కిలోల వరకు వడ్లకు తరుగు పేర వరి ధాన్యం కటింగ్ చేసి రైతులను నిలువునా ముంచారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి అయిదు పసలు వరి పండితే ఎక్కడ కూడా గింజ కటింగ్ జరగలేదని వడ్లు తడిసిన, మొలకలు వచ్చిన, రంగు మారిన రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం అమ్మించడం జరిగిందన్నారు. ప్రభుత్వం సన్న వడ్లు పెట్టిన రైతులకు బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా వరి ధాన్యమును కటింగ్ చేయకుండా సీడ్ దాన్యమును ఎక్కువ ధర పెట్టి కొనడంతో పాటు అన్ని ఖర్చులు సీడ్ కంపెనీ వారే భరిస్తున్నాడని కారణం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కెసిఆర్ ఈ రాష్ట్రంలో విద్యుత్ కోత ఉందని తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని;, ఎక్కడ విద్యుత్ కోత ఉందో కెసిఆర్ ఏ చెప్పాలని ఇది ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. విద్యుత్ కోతలు ఉంటే ఇన్ని పంటలు ఎలా పండుతాయని అన్నారు. రైతులకు గత పది ఏళ్లలో సాగునీరు అందక ఇబ్బంది పడ్డారని ప్రస్తుతం ఈ సాగునీరు మాకు వద్దంటూ నాకు ఫోన్లు కూడా చేస్తున్నారని రైతుల సంక్షేమం కోసం ఒక్క గుంట ఎండకుండా సాగునీరు అందించానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, అల్లిపూర్ సర్పంచ్ హోదాటి సాయికిరణ్, మద్దికుంట సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్, కాంగ్రెస్ మల్లయ్య, సతీష్,సంఘ సీఈవో సతీష్, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సింగిల్ విండో ఐకెపి సీసీలు పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 80 శాతం పూర్తయిందని, దీన్ని తక్షణమే 92 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, ఏడీఏ, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితల్లో గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల విజయ దుందిభి





**సుల్తానాబాద్,ఏప్రిల్ 29(జనంసాక్షి)** బుధవారం,ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. సాక్షిత్ 573/600, స్రవంతి 547/600, శ్రీహిత 544/600,జి. మనస్విని 543/600,అక్షయ 521/600 మార్కులు సాధించారు. 500 మార్కులు పైబడి 14 రాగా, 400 మార్కులు పైబడి 53 విద్యార్థులు విజయం సాధించారు. వంద శాతం విద్యార్థులు ఫలితాలు సాధించ దంతో వీరిని మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. గోల్డి బల్బీర్ కౌర్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.





## పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ మేరీస్ పాఠశాల టాపర్గా కాంపల్లి మహాలక్ష్మి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 29(జనంసాక్షి) :** బుధవారం ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ మున్సిపల్, సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థిని కాంపల్లి మహాలక్ష్మి, పాఠశాల టాపర్ గా నిలిచింది. 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించింది. దీంతో పాఠశాల యాజమాన్యం తో పాటు,తండ్రి కాంపల్లి రాజు సంతోషాన్ని వ్యక్తం చేసి, విద్యార్థిని కాంపల్లి మహాలక్ష్మిని అభినందించారు. కాంపల్లి మహాలక్ష్మి రానున్న రోజులలో ఉన్నత స్థానంలో ఉండాలని పలువురు కోరుతున్నారు. కాగా కాంపల్లి మహాలక్ష్మి సెయింట్ మేరీస్ పాఠశాల టాపర్గా నిలవడంతో మండల వ్యాప్తంగా హర్షాతిరేఖలు వ్యక్తం అవుతున్నాయి.

## 2025-26 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రభంజనం. మండల విద్యాధికారి రాజయ్య



**సుల్తానాబాద్, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో ప్రభంజనం సృష్టించారని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు. 11, మోడల్ స్కూల్,కస్తూరిబా బాలికల విద్యాలయం సాంఘిక సంక్షేమ పాఠశాల బాలురు,బాలికలు, మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే బాలురు,బాలికలు పాఠశాలల నుండి మొత్తము మండల స్థాయిలో 570 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా, వీరిలో బాలురు 300, బాలికలు 270 పరీక్షలకు హాజరు కాగా,వీరిలో 291 మంది బాలురు, 266 మంది బాలికలు మొత్తం 557 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు .జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థి డి.సిరి వల్లిక 585 మార్కులతో ప్రథమ స్థానం లో, ద్వితీయ స్థానంలో ఏ. జశ్విత 575 మార్కులతో మహాత్మా గాంధీ జ్యోతిరావు బాపూలే బాలికలు సుల్తానాబాద్, తృతీయ స్థానం కే సాక్షిత్ 573 మార్కులతో మోడల్ స్కూల్ గర్రెపల్లి మరియు బి. రామ్ చరణ్ సాంఘిక సంక్షేమ పాఠశాల బాలురు మండల స్థాయిలో ఉత్తీర్ణత సాధించారు. సుల్తానాబాద్ మండలంలో 12 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించారు. అవి జడ్పీహెచ్ఎస్ రేగడి మద్దికుంట, జడ్పీహెచ్ఎస్ కనుకుల,జడ్.పి.హెచ్.ఎస్ తొగర్రాయి, ప్రభుత్వ పాఠశాల సుల్తానాబాద్, జెడ్ పి హెచ్ ఎస్ నారాయణపూర్, జడ్పీహెచ్ఎస్ సాంబయ్య పల్లి,కేజీబీవీ భూపతిపూర్, మోడల్ స్కూల్ గర్రెపల్లి ,టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ గర్రెపల్లి,మాత్మ గాంధీ జ్యోతి పూలే గర్ల్స్ సుల్తానాబాద్ ,మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే బాయ్స్ గర్రెపల్లి 100% ఉత్తీర్ణత సాధించారు. సుల్తానాబాద్ మండలం లోని మొత్తం విద్యార్థుల బాయ్స్ ,గర్ల్స్ పర్సంటేజ్ 97.72 ఇందులో బాలికలు 98.52., బాలురు 97.00 పర్సంటేజ్ తో విజయం సాదించారు. ఉత్వితమ ఫలితాలు సాదించిన విద్యార్థులందరిని మండల విద్యాధికారి ఏ.రాజయ్య కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎస్ .రత్నాకర్ రెడ్డి, టి. దివాకర్ వి.కవిత అభినందించారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యార్థినుల విజయకేతనం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 29(జనంసాక్షి) :** బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో సుల్తానాబాద్ మండలం, భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థినులు విజయకేతనం ఎగురవేశారు. కేజీవీబీ, భూపతిపూర్ లో 10వ తరగతి చదివిన 42 మందికి విద్యార్థినులకు గాను, 42 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం దివ్యశ్రీ,556/600 ప్రథమస్థానం, తులసి రాణి,554/600 ద్వితీయ స్థానమును పదిమంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారని, ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎం స్వప్న విద్యార్థునులను ఉపాధ్యాయనీ బృందను అభినందించారు.



